

కొరటాల జీవితం నేటి తరానికు ఆదర్శం

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్


మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులుప ఎంఏ. గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) పొలిట్ బ్యూరో సభ్యులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన కొరటాల సత్యనారాయణ జీవితం నేటి తరానికి ఆదర్శమని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ. గఫూర్ అన్నారు. ఆదివారం కార్మిక కర్షక భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన కొరటాల సత్యనారాయణ శతజయంతి సభలో ముందుగా కొరటాల చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎంఏ. గఫూర్ మాట్లాడుతూ 1923 సెప్టెంబర్ 24న గుంటూరు జిల్లా అమతలూరు మండలం పేపర్ గ్రామంలో బుచ్చయ్య, శేషమ్మ దంపతులకు జన్మించారు. కొరటాల భూస్వామ్య కుటుంబంలో పుట్టినా నిత్యం పేదల పక్షాన కష్టజీవులతో మమేకమై పనిచేశారన్నారు. గుంటూరు ఎసి కళాశాలలో చదివేటప్పుడు విద్యార్థి సమస్యలపై పోరాటంలో ముందుకు వచ్చారన్నారు. ఆ తర్వాత చదువుకు స్వస్తి చెప్పి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సుందరయ్య, బసవ పున్నయ్య వంటి నాయకులతో కలిసి పని చేశారన్నారు. గ్రామీణ పేదలు కష్టజీవుల బాధలు తెలుసుకొని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకొని వారికోసం కూలిపోరాటం నిర్వహించారన్నారు. పత్తి రైతుల సమస్యలపై పోరాటాన్ని నిర్వహించారన్నారు. రేపల్లె ప్రాంతంలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉండటం వల్ల వారి సమస్యలు తెలుసుకుని చేనేత సంఘాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం పని చేశారన్నారను. ఆ విధంగా నిత్యం చిన్న ,పెద్ద అనేటువంటి లేకుండా కార్యకర్తలతో ఏంట్రా బాబు అంటూ ఆప్యాయంగా పలకరించే కొరటాల నేటి తరానికి ఎంతో ఆదర్శమని గఫూర్ అన్నారు. కొరటాల ప్రజా ఉద్యమాలు చేస్తూనే ప్రజా సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. రెండుసార్లు శాసనసభ సభ్యులుగా పని చేశారన్నారు. నేటి తరం కార్యకర్తలు నాయకులు కొరటాలను ఆదర్శంగా తీసుకొని ఏ బాధ్యత అప్పజెప్పిన దాన్ని పరిపూర్ణంగా నిర్వర్తించి పని చేసినప్పుడే ఆయన ఆశయ సాధన కోసం పని చేసిన వారం అవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.రామాంజనేయులు, పి. నిర్మల, కెవి నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం డి.అంజిబాబు, ఎం.రాజశేఖర్, నాయకులు సాయిబాబా, నరసింహులు, రఫీ,రాఘవేంద్ర, వివిధ సంఘాల, రంగాల కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలు ఎడిషన్ కేంద్రంలో : ప్రజాశక్తి కర్నూలు ఎడిషన్ కేంద్రంలో కొరటాల శతజయంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ టి.నరసింహా, ఎడిషన్ ఇన్‌ఛార్జి పానుగంటి చంద్రయ్య, మిషన్ సెక్షన్ ఇన్‌చార్జి ఎం.మంగయ్య, బుక్‌హౌస్ ఇన్‌చార్జి మధు తదితరులు కొరటాల జీవిత విశేషాలను వివరించారు.


కొరటాల చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

పట్టు సాగుతో మంచి ఆదాయం

- ఏడాదికి ఐదు పంటలు తీసే అవకాశం

- పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కుమార్

ప్రజాశక్తి - కర్నూలు అగ్రికల్చర్

వ్యవసాయ రంగంలో ఆహార ధాన్యాలతో పాటు పట్టు పరిశ్రమలు పోటీగా నిలుస్తు న్నాయి. పండ్ల తోటలు, ఆహారాధా న్యలు, పూల సాగు ఇలా అన్ని సాగులతో పాటు పట్టు పోటీ పడుతుందని రైతులకు మంచి గిట్టు బాటు ను దిగుబడులను అందించడం లో పట్టు సాగు చాలా ఉప యోగమని తగు జాగ్రత్తలు పాటిస్తే మంచి ఆదాయాన్ని రైతులు పొందవ చ్చని పట్టు పరిశ్రమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ కుమార్ తెలిపారు. పట్టు సాగు, పట్టు పరిశ్ర మల అభివృద్ధితో రైతులకు కలిగే లాభాలపై ప్రజాశక్తి ముఖా ముఖి నిర్వహిం చగా పలు విషయాలు వెల్లడించారు...



పట్టు సాగు వల్ల ఎలాంటి ఆదాయాన్ని రైతులు పొందవచ్చు?

ఎడి : వ్యవసాయ రంగంలో అన్ని రకాల పంటలతో పాటు పట్టు సాగు చేయడం వల్ల ప్రభుత్వం నిర్దేశించిన విదంగా 2 ఎకరాల్లో ఏడాదికి రూ.ఐదు లక్షల ఆదాయాన్ని పొందవచ్చు. అధికారుల సూచన లు సలహాలు, తగు జాగ్రత్తలు పాటిస్తే మంచి దిగుబడులు వస్తాయి.

రైతులకు పట్టు సాగుకు ప్రభుత్వం ఎలాంటి అవకాశాలు కల్పించింది?

ఎడి : పట్టు సాగు చేసే రైతులకు 2 ఎకరాల భూమి ఉంటే అందులో షెడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలు రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ.1.50 లక్షలు అందిస్తుంది. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా షెడ్ల నిర్మాణాన్ని కట్టిస్తుంది. ఇందులో కొంత వాటా రైతులు పెట్టుకుంటే సరిపోతుంది.

పట్టు సాగు వల్ల ఏడాదిలో ఎన్ని పంటలను సాగు చేయవచ్చు?

ఎడి : పట్టు సాగు లో మంచి దిగుబడులు పొందేలా జాగ్రత్తలు పాటిస్తే ఏడాదికి 5 సార్లు పంటలు తీయవచ్చు. మంచి దిగుబడి, నాణ్యమైన పట్టు పురుగులు ఉంటే రూ.50 వేల చొప్పున ఒక ఎకరాకు రూ.2.50 లక్షల ఆదాయాన్ని పొందవచ్చు.

జిల్లాలో పట్టు సాగు ఎక్కడ ఎక్కువగా సాగు చేస్తున్నారు?

ఎడి : జిల్లాలో వెల్దుర్తి మండలం సుదేపల్లి గ్రామంలో అత్యధికంగా 460 ఎకరాల్లో 180 షెడ్లలో సాగు జరుగుతుంది. అలాగే గూడూరు మండలంలోని కె.నాగలపురంలో కూడా అత్యధికంగా పట్టు సాగు జరుగుతుంది. అక్కడ రైతులు మంచి ఆదాయాన్ని పొందుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా పట్టు సాగు ఎక్కడ జరుగుతుంది?

ఎడి : జిల్లా వ్యాప్తంగా వెల్దుర్తిలో, పత్తికొండ, తుగ్గలి రామకొండ, ఆర్.ఎస్.పెండెకల్, కె.పి గుడిసేలా, రామలింగాయపల్లి, కోసిగిలో కొలుమాను పేట, దుద్ది ప్రాంతాల్లో ఆదోని డివిజన్‌లో కొంత సాగులో ఉంది.

పట్టు సాగుకు సమస్యలు ఉన్నాయా?

ఎడి : పట్టు సాగుకు సమస్యలు కూడా చాలా ఉన్నాయి.పట్టు సాగు జరుగుతున్న ప్రాంతంలో మిగతా పొలాలకు పిచికారీ, ఫర్టిలైజర్ చేస్తే ఆ వాసనకు కూడా పట్టు పురుగులు చనిపోతాయి. రైతులు ఆ షెడ్లలోకి వెళ్ళాలి అంటే కూడా చాలా శుభ్రంగా కడుక్కుని వెళ్ళాలి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల ఆకు పెరగడం లేదు. తేమ తగ్గడం వల్ల పురుగులు పెరగడం లేదు. రైతులకు వర్షాభావ పరిస్థితులు చాలా నష్టాన్ని మిగులుస్తున్నాయి.

పట్టు సాగు గతేడాదికి, ఈ ఏడాదికి ఎలా ఉంది?

ఎడి : జిల్లాలో ఈ ఏడాది 300 ఎకరాలలో సాగుకు లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగింది. సాగు ఆగస్టు నుండి ఆగస్టుకు ఉంటుంది. ఇప్పటికే 50 ఎకరాల్లో సాగు మొదలయింది. గతేడాది 250 ఎకరాల్లో లక్ష్యంకు గాను 120 ఎకరాల్లో సాగు జరిగింది.ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉంది. అయితే వర్షాభావ పరిస్థితులు రైతుల సాగుకు పెద్ద సమస్యగా మారాయి.

పట్టు సాగు పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలి. అలాంటి సౌకర్యాలు ఉన్నాయా?

ఎడి : రాష్టంలో అతిపెద్ద పట్టు మార్కెట్ హిందూపురంలో ఉంది. అలాగే ధర్మవరం, కదిరి, మదనపల్లి, పలమనేరు మార్కెట్‌లలో అమ్ముకోవచ్చు. అన్ని కూడా ఆన్‌లైన్‌లోనే కొనుగోళ్లు జరుగుతాయి. పట్టు పురుగులు చూసి ఆ పట్టు గూళ్ల నాణ్యతను బట్టి ఆన్‌లైన్‌లోనే ధర నిర్ణయిస్తారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుంది.

పట్టు పురుగుల ఏర్పాటుకు పట్టు పురుగులను ఎక్కడ కొనుగోలు చేయాలి?

ఎడి : కర్నూలు ఉమ్మడి జిల్లాలో ఆత్మకూరులో అతిపెద్ద చాకి పట్టుపురుగుల కేంద్రం ఉంది. అక్కడ వివిధ రకాల పట్టు పురుగులు లభిస్తాయి. రైతులు కొనుగోళ్లు చేయవచ్చు. అక్కడ తీసుకున్నాక అతి జాగ్రతగా పట్టు పురుగులను తీసుకెళ్లాలి. ఎలాంటి అపరిశుభ్రంగా ఉన్న , ఫర్టిలైజర్ వాసన సోకిన అవి చనిపోయే ప్రమాదం ఉంటుంది.

పట్టు సాగుకు రైతులకు మీరు ఇచ్చే సలహాలు,సూచనలు ఏమిటి?

ఎడి : పట్టు రైతులకు అత్యధికంగా మంచి వర్షాలు కురవాలి. చుట్టూ రైతులు ఫర్టిలైజర్ వాడకాన్ని గమనించి పట్టు పంట అయ్యాక చేయించేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాంటి జాగ్రత్తలు మారుతున్న పరిస్థితులు గమనించి తాగు జాగ్రత్తలు తీసుకుంటే నాణ్యమైన పట్టు ఉంటే అత్యధిక లాభాలను పొందవచ్చు. పట్టు రైతులకు ఎలాంటి సమస్యలు సందేహాలు ఉన్న పట్టు సహాయకులు మండల కేంద్రాల్లో ఉన్నారు సంప్రదించవచ్చు. లేదా జిల్లా కేంద్రాల్లో అధికారులను కలిసి సమస్యను వివరిస్తే తగిన



'వందే భారత్'కు ప్రజాప్రతినిధుల స్వాగతం

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్


కర్నూలు సిటీ రైల్వే స్టేషన్ లో జెండా ఊపి స్వాగతిస్తున్న ప్రజా ప్రతినిధులు

ప్రధాన మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 11 రాష్ట్రాలలో తొమ్మిది వందే భారత్ రైళ్లను ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో మన రాష్ట్రానికి సంబంధించి కాచిగూడ- బెంగళూరు (యశ్వంతపూర్) విజయవాడ - చెన్నై వందే భారత్ రైళ్లలో భాగంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్, ఇతర ప్రముఖులు వర్చువల్ మోడ్ ద్వార పాల్గొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ రైలు సర్విస్ ఈనెల25 నుంచి యశ్వంత్‌పూర్ నుండి 26 నుంచి నుండి కాచిగూడ నుండి ప్రారంభమవు తుంది. ఈ రైలు 8 కోచ్‌లతో (ఏడు ఎసి చైర్ కార్ కోచ్‌లు అండ్ 1 ఎగ్జిక్యూటివ్ చైర్ కార్ కోచ్) 530 ప్రయాణికుల సీట్ల సామర్థ్యంతో రూపొందిం చారు. విజయవాడ - చెన్నై విజయవాడ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రెగ్యులర్ రైలు సర్విస్ ఈనెల 25 నుంచి ప్రారంభమవుతుంది.. ఈ రైలు 8 కోచ్‌లతో (ఏడు ఎసిచైర్ కార్ కోచ్‌లు , 1 ఎగ్జిక్యూ టివ్ చైర్ కార్ కోచ్) 530 మంది ప్రయాణీకుల సీట్ల సామర్థ్యంతో రూపొందించారు. ఈ సందర్భ ంగా హైదరాబాద్ నుంచి కర్నూలుకు చేరుకున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు (కాచిగూడ- యశ్వం త్ పూర్)కు కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్ ఘన స్వాగతం పలికారు. కర్నూలు ఎమ్మె ల్యే హాఫిజ్ ఖాన్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నగర మేయర్ బివై. రామయ్య మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన వందే భారత్ రైలు దేశానికే గర్వకారణం అన్నారు. ఇటువంటి రైళ్ళను జాతికి అందించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కొనియాడారు. బిజెపి నాయకులు, రైల్వే శాఖ అధికారులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక నిమజ్జనం : కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్


కెసి కెనాల్ ఘాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ డా.సృజన, ఎస్‌పి

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎస్‌పి కృష్ణకాంత్ తో కలిసి రాంబొట్ల దేవాలయం వినాయక ఘాట్ , జొహరాపురం సమీపంలో కెసి కెనాల్ ఘాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ నిమజ్జనో త్సవం సజావుగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నా మని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనోత్సవాన్ని జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం నీటి ఎద్దడి ఉండడం వల్ల కెసి కెనాల్‌లో దాదాపు 8 అడుగుల నీరు ఉండేలా నీటిని వదులుతున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. మొదటగా రామ్ బొట్ల దేవాలయంలో ప్రతిష్ఠించిన విగ్రహాన్ని, ఓల్డ్ టౌన్ నుండి వినాయక విగ్రహాలు వచ్చే రహదారిని పరిశీలించారు. రహదారి పొడవునా ఉన్న అడ్డంకులన్నీ తొలగిస్తూ కావలసిన విధంగా లైట్లు , తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటూ క్రేన్ల సహాయంతో నిమజ్జన కార్యక్రమం వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి 120 మంది గజ ఈతగాళ్ళను, లైఫ్ జాకెట్లను ఘాట్ వద్ద ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా మత్స్య శాఖ అధికారిని అదేశించారు. కేసి కెనాల్ లో నీటిని 8 అడుగులు ఉండేలా, జొహరాపురం దగ్గర ఉన్న కేసి కెనాల్ గేట్లను మూసి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ఇని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, నగర మేయర్ బివై.రామయ్య, కర్నూలు ఆర్‌డిఒ హరి ప్రసాద్, ఇరిగేషన్ ఎస్ఇ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్‌అండ్‌బి, ఫిషరీస్ , తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలకు ప్రోత్సాహం : భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలులో మట్టి వినాయక విగ్రహాలు మాత్రమే పెట్టేలా ప్రజలను ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంఛార్జీ టిజి భరత్ అన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆయన దర్శించుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. టిజి భరత్ మాట్లాడుతూ మట్టి వినాయకుడి విగ్రహాలు అంటే దేశ వ్యాప్తంగా మన కర్నూలు నగరమే గుర్తొచ్చేలా చేయాలన్నది తన కల అన్నారు. అందుకే టిజివి సంస్థల తరుపున కర్నూలు నగరంలో 7200 మట్టి విగ్రహాలు పంపిణీ చేశామన్నారు. దీంతో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 205కు పైగా వినాయక విగ్రహాలకు రూ. 7500 చొప్పున ఒక్కో విగ్రహానికి విరాళం ఇచ్చానన్నారు. నగరంలోని పెద్ద మార్కెట్లో ఏర్పాటు చేసిన 56 అడుగుల మట్టి వినాయకుడి విగ్రహం నగరానికి ఎంతో ప్రత్యేకమన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా చిత్తారి వీధి వినాయక విగ్రహం

కర్నూలు కార్పొరేషన్:



చిత్తారి వీధి 5వ వార్డులో శ్రీ వినాయక భక్తబృందం ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం సందేశాత్మకంగా ఉంది. మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని వినాయకుడికి విన్నవిస్తున్న తరహాలో రూపొందించిన విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ విగ్రహం ప్రత్యేక ఆకర్షగా నిలిచింది. చూపరులను ఆలోచింపజేస్తుంది. ఇక్కడ ప్రతి ఏడాది ఒక సందేశాత్మక విగ్రహలనే ప్రతిష్టిస్తున్నారు.

బిజెపి ఎంపి రమేష్ బిదూరిపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

బిజెపి ఎంపీ రమేష్ బిదూరి విద్వేష వాఖ్యలు చేసిన దానికి ,ఎంపీగా తన సభ్యత్వాన్ని రద్దు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆవాజ్ కమిటీ నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.ఇక్బాల్ హుస్సేన్, షేక్ మొహమ్మద్ షరీఫ్ లు శుక్రవారం ఒక ప్రకటనలో వారు డిమాండ్ చేశారు. బిజెపి ఎంపీ రమేష్ చేసిన వాఖ్యలకు ప్రతిపక్షాలు స్పీకర్ ఓం బిర్లాకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ,బాధ్యతరాహితంగా ఉందని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. లోక్‌సభ స్పీకర్ మాట్లాడుతూ పునరావృత్తం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామని, సుతిమెత్తగా మందలించినట్లు తెలిసింది. అని ఇతర పక్షాలకు ఒక చట్టం, బిజెపి పక్షానికి ఇంకొక చట్టమా అనిప్రశ్నించారు? ఎందుకు బిజెపి పార్టీ ఇప్పటివరకు ఆయన పైన సస్పెండ్ వేటు వెయ్యలేదని వారు ప్రశ్నించారు. బిఎస్‌పి ఎంపీ కున్వార్ ధనీష్ అలీ స్వయంగా రమేష్ పై లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినప్పటికీ మందలించడం తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదని, స్పందించాలని ఆవాజ్ కమిటీగా బిజెపి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మైనార్టీలను, దళితులను, లౌకిక శక్తులను ,ప్రజా తంత్ర వాదులను అందరిని సమీకరించి, బిజెపి ప్రభుత్వం భరతం పడతామని వారు హెచ్చరించారు.

మతోన్మాదాన్ని తరిమికొడదాం

సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగారమోహన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్


మాట్లాడుతున్న రాష్ట్రఅధ్యక్షులు కెంగారమోహన్

ప్రగతిశీల సాహిత్యాన్ని విస్తృత పరచి,దేశంలో ప్రగతిశీలశక్తులను ఐక్యం చేసి మతోన్మాదాన్ని తరిమికొట్టడం లక్ష్యంగా కవులు కళాకారులు తమ కలాలకు గళాలకు పదునెక్కించాలని సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. నగరంలోని కార్మికకర్షక భవన్‌లో సాహితీస్రవంతి జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. కవయిత్రి ఎన్ .నాగమణి సభాధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మన రాజ్యాంగంలో పొందుపరచుకున్న లౌకిక, ప్రజాస్వామిక భావనలను కవులు రక్షించాలని తద్వారానే సమాజం పురోగతి సాధించగలదన్నారు. ఈ దేశం అందరిదీ, ఈ దేశం అందరికీ అన్న సమైక్యతాసూత్రం ఆధారంగా సమాజనిర్మాణం చేయాల్సిన అవసరముందన్నారు. పాలకుల దుర్నీతి విధానాలను కవులు తమ రచనల్లో ఎండగట్టాలన్నారు. ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిన విధానాలను ప్రగతిశీల కవులు వ్యతిరేకించాలన్నారు. మణిపూర్ లాంటి దుర్ఘటనలు దేశంలో ఎక్కడా పునరావృతం కాకూడదన్నారు. రాష్ట్రకార్యదర్శి జంధ్యాల రఘుబాబు మాట్లాడుతూ సాహితీస్రవంతి ఆధ్వర్యంలో మతోన్మాదంపై రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కథ, కవిత్వంపై విస్తృతమైన చర్చ చేయాల్సిన అవసరముందన్నారు.

జిల్లా అధ్యక్షకార్యదర్శులుగా ఆవుల బసప్ప, చక్రపాణి యాదవ్

సాహితీస్రవంతి జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో నూతనకమిటి ఎంపికచేశారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా ఎంపి.బసవరాజు, అధ్యక్షులుగా ఆవులబసప్ప, ప్రధానకార్యదర్శిగా ఆవులచక్రపాణి యాదవ్ , కోశాధికారిగా దాడిపోగు అయ్యన్నలను ఎన్నుకున్నారు. సాహిత్య ప్రస్థానం మాసపత్రిక కన్వీనర్‌గా పులిచేరి మహేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా విజయులు తనగల, జిల్లా సహాయ కార్యదర్శులుగా నాగమణి, పార్వతయ్య, డాక్టర్ సక్కిరి భాస్కర్ ,ప్రచార కార్యదర్శిగా పఠాన్ సుల్తాన్ ఖాన్, మరో నలుగురిని జిల్లా కమిటీసభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో సాహితీస్రవంతి నంద్యాల జిల్లా నాయకులు శ్రీనివాసమూర్తి, మాదాల శ్రీనివాసులు, అన్నెం.శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు.


అధ్యక్షులు ఆవుల బసప్ప , కార్యదర్శి చక్రపాణి యాదవ్

సులభశైలిలో వరలక్ష్మమ్మ రచనలు

ఆరు పుస్తకాల ఆవిష్కరణ సభలో వక్తలు

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్ :


వరలక్ష్మమ్మ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న అతిథులు

పురాణ, ఇతిహాసాలలోని అంశాలను ఎంచుకుని అందరికీ అర్థమయ్యే రీతిలో సులభమైన శైలిలో ఆరెపల్లి వరలక్ష్మమ్మ పుస్తకాలను రచించారని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆదివారం కర్నూలు పింగళిసూరన తోటలో ఆరెపల్లిలక్ష్మమ్మ రచించిన ఆరు పుస్తకాలను కావెం సుబ్బలక్ష్మమ్మ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నవ్యాంధ్ర రచయిత్రులసంఘం, తెలుగుభాషా వికాస ఉద్యమం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. రమణీయకళ్యాణాలు పుస్తకాన్ని జెఎస్‌ఆర్‌కె.శర్మ ఆవిష్కరించారు. కథారచయిత వియోగి సమీక్షించారు. ఉద్యోగ, భీష్మ పర్వాలు పుస్తకాన్ని కురాడి కల్కూరచంద్రశేఖర్ ఆవిష్కరించారు. డాక్టర్ వీపూరి వెంకటేశ్వర్లు సమీక్షించారు. శాంతిపర్వం పుస్తకాన్ని డి.పార్వతీదేవి ఆవిష్కరించగా భవాన్ని లీలావతమ్మ సమీక్షించారు. అనుశాసనిక పర్వం పుస్తకాన్ని గౌరెడ్డి హరిచంద్రారెడ్డి ఆవిష్కరించారు. కర్నాటి చంద్రమౌళిని సమీక్షించారు. సమర్థసాయి లలిత కథాసుధ పుస్తకాన్ని ఎలమర్తి రమణయ్య ఆవిష్కరించారు. సీతామహాలక్ష్మి సమీక్షించారు. గోమాత పుస్తకాన్ని డాక్టర్ ఎం.హరికిషన్ ఆవిష్కరించారు. గౌరెడ్డి హరిచంద్రారెడ్డి సమీక్షించారు. ప్రారంభంలో కల్కూర చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి సమస్యపై కవి స్పందించాలన్నారు. ప్రశ్నించే స్వభావం పెంచుకోవాలన్నారు. జెఎస్‌ఆర్‌కె.శర్మ మాట్లాడుతూ చిలకమర్తి లక్ష్మీనర్సింహం, శ్రీకృష్ణదేవరాయలు తదితరులు రచనలలో మహిళల గొప్పతనాన్ని విరించిన తీరును ఉటంకించారు. రచయిత సోదరుడు పులకుర్తి లక్ష్మిరెడ్డి పోరాటపటిమను, ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత భవాని లీలావతి, గిడుగుభాషా సేవ రాష్ట్ర పురస్కార గ్రహీత డాక్టర్ ఎం.హరికిషన్‌ను, తెలుగు సంస్కృత అకాడమీ హంసపురస్కార గ్రహీత హెచ్.అజీజ్ లను సన్మానించారు. కార్య క్రమ సమన్వయ కర్తగా డాక్టర్ దండెబోయిన పార్వతిదేవి వ్యవహరించారు. కె.సునిత, లక్ష్మయ్య సన్మాన కర్తలను పరిచయం చేశారు. పలువురు కవులు, రచయితలు, భాషాభిమానులు హాజరయ్యారు.


అజీజ్‌ను సన్మానిస్తున్న అతిథులు కావెం సుబ్బలక్ష్మమ్మ, తదితరులు


ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

సంపూర్ణ ఆరోగ్యానికి సరైన సాధనం కరాటే

ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్సను మించిన సాధనం మరొకటి లేదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకర్‌శర్మ అన్నారు. కర్నూలు నగరంలో కరాటే శిక్షకుడు రాఘవేంద్ర ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బెల్టు గ్రేడింగ్ , ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కరాటే బెల్టుల గ్రేడింగులో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బెల్టుల ప్రధాన ప్రధానోత్సవంతోపాటు ప్రశంసా పత్రాలను డాక్టర్ శంకరశర్మ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్‌ఆర్ట్స్‌లో సాధన చేయడం వల్ల క్రమశిక్షణ, ఏకాగ్రత, అంకితభావం పెరిగి దేశానికి ఉపయోగపడే పౌరులుగా ఎదుగుతారని చెప్పారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ సెల్‌ఫోన్లు, డిజిటల్ మీడియా వంటి వాటికి మితిమీరి అలవాటు పడిపోయారన్నారు. దీని వల్ల చిన్న వయసులోనే శారీరక ,మానసిక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. మంచినీరు, పోషక విలువ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు రాకుండా జాగ్రత్త పడాలని ఆయన కోరారు. కర్నూల్ నగరంలో క్రీడలను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని హామీ ఇచ్చారు. కరాటే శిక్షకుడు రాఘవేంద్ర పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు జిల్లా కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎరుకలి ద్రోణ(15) ఇంట్లో ఇనుప కొక్కానికి చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉలిందకొండ ఎస్ఐ నల్లప్ప తెలిపిన వివరాల మేరకు ... లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎరుకల ద్రోణ కర్నూలులోని శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్లో పదో తరగతి చదువుతున్నాడు. చదువుకోవటం ఇష్టం లేక స్కూలుకు సరిగా వెళ్లకుండా ఇంటి వద్దనే ఎక్కువ రోజులు గడుపుతూ ఉండగా తల్లిదండ్రులు సదరు బాలుని స్కూలుకు వెళ్లాలని మంచిగా చదువుకోవాలని సర్ది చెప్పి స్కూలుకు పంపేవారు. శనివారం కూడా సదరు బాలుడు స్కూలుకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్నాడు. రాత్రి బాలుడు, కుటుంబ సభ్యులు భోజనం చేసి బాలుని తల్లిదండ్రులు ఇంటి పై గదిలో పడుకున్నారు. బాలుడు కింది గదిలోని హాల్లో పడుకున్నాడు. ఉదయం 6:30 గంటలకు బాలుని తండ్రి శేఖర్,తల్లి కలిసి బాలుడు పడుకున్న గదిలోకి వెళ్లి చూడగా హాలు పైకప్పుకు ఉండే ఇనుప కొక్కానికి చీరతో ఉరివేసుకొని వేలాడుతూ ఉన్నాడు. కిందికి దింపి చూడగా అప్పటికే చనిపోయినాడు. ఉలిందకొండ పోలీసులకు బాలుడి తండ్రి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఎమ్మిగనూరులో దళిత రక్షణ యాత్రను ఉద్దేశించి మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఎమఆనంద్ బాబు

ఆర్థిక ప్రగతి, ఆత్మగౌరవం కోసం

పోరాడాలి : కెవిపిఎస్



ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న దేవసహాయం



పెదకడబూరులో మాట్లాడుతున్న కరుణాకర్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుల ఆర్థిక ప్రగతి ఆత్మగౌరవం కోసం పోరాటం చేయాలని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యండి ఆనంద్ బాబు, జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం పేర్కొన్నారు. ఆదివారం కెవిపియస్ నిర్వహిస్తున్న దళిత రక్షణ యాత్రలో భాగంగా ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంబి చర్చి వెనుక ఉన్న ఎస్సీ కాలని నుండి పాదయాత్రను నిర్వహించారు. అనంతరం కెవిపియస్ పట్టణ కార్యదర్శి సుమాల ఆంథోని అధ్యక్షతన వీధి సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా యండి ఆనంద్ బాబు, ఎస్ దేవ సహాయం, జిల్లా ఉపాధ్యక్షులు బి కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మామిడికాయల రాజు, జిల్లా కమిటీ సభ్యులు సోగనూరు ఆనందరావులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి తన మత ఉన్మాదపు విధానాలతో మనువాదాన్ని తిరగదోడి దళితులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందన్నారు. అందులో భాగంగానే అభివద్ధి మాటను పక్కన పెట్టిన బిజెపి, కులం పేరుతో, మతం పేరుతో, సాంప్రదాయం పేరుతో, తినే తిండి పేరుతో వైసమ్యాలను సృష్టిస్తూ తన రాజకీయ పబ్బం గడుపుకుంటోందన్నారు. రాష్ట్రంలో దళితులు ఓట్లకు తప్ప దేనికి పనికి వచ్చే పరిస్థితి లేదన్నారు. దళితులపై ఆధిపత్య వర్గాల ఆగడాలు రోజురోజుకు మితిమీరు తున్నా.. వారిని కనీసం పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కనివ్వకుండా అధికారంతో అండగా నిలుస్తోందన్నారు. ప్రతిపక్షం సైతం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా దళితులు ఎదుర్కొం టున్న అన్నిరకాల సమ స్యల ను పరిష్కరించాలనే ప్రధాన డిమాండ్‌తో గల్లీ నుండి ఢిల్లీ దాకా దళితులను చైతన్యం చేయడంలో భాగంగా కెవిపియస్ నాయకత్వాన దళిత రక్షణ యాత్ర నిర్వహిస్తున్నామని, ఈ మేరకు దళిత సమస్యలపై ఈనెల 29న విజయవాడలో జరిగే మహా ధర్నా ద్వారా మన శక్తి ఏంటో చూపాలని వారు పిలుపునిచ్చారు. దళిత రక్షణ పాదయాత్ర కార్యక్రమంలో కెవిపిఎస్ ఎమ్మిగనూరు మండల నాయకులు రాజా రమేష్, పట్టణ అధ్యక్షులు గుంటెప్ప, చర్మకార వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు సుమాల రాజు, కాలేబు, కాటికాపరి గుంతలు తీసే బేగరుల సంఘం నాయకులు పూజారి నాగప్ప, కెవిపిఎస్ పట్టణ నాయకులు చిన్న, మహేష్, మోహన్, సురేష్, దుబ్బ బాల తదితరులు పాల్గొన్నారు. **మంత్రాలయం :** దళిత రక్షణ యాత్రం మంత్రాలయంకు చేరుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు రామకృష్ణ, ఎంఆర్పిఎస్ నాయకులు ఏబులు మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తిక్కన్న కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు, కరుణాకర్ మండల కార్యదర్శి బొగ్గుల అనిల్ కెవిపిఎస్ మండల అధ్యక్షులు వీరేష్, డప్పు కళాకారుల సంఘం నాయకులు అంజి చర్మ కారుల సంఘం నాయకులు మారెప్ప, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రాణేష ఆంధ్రయ్య, లక్ష్మన్న, కెవిపిఎస్ నాయకులు పౌలు ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు. **నందవరం :** నందవరంలో జీపు జాత కార్యక్రమాని కెవిపిఎస్ మండల కార్యదర్శి కే రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యండి ఆనంద్ బాబు, జిల్లా అధ్యక్షులు ఎస్ దేవ సహాయం, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ సి గురుశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కే తిక్కన్న మాట్లాడారు. దళితులకు ఆర్థిక ప్రగతి, ఆత్మగౌరవం కోసం రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, ప్రైవేట్ రంగంలోనూ, ప్రమోషన్ లోను రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి స్వామిదాసు, కెవిపిఎస్ జిల్లా నాయకురాలు విజయమ్మ, కరుణాకర్, జయరాజు, తదితరులు పాల్గొన్నారు. **గోనెగండ్ల:** దళిత రక్షణ యాత్ర గోనెగండ్ల చేరుకొంది. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం మాట్లాడారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యుడు మామిడికాయల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు తిమ్మన్న పాల్గొన్నారు. **పెద్దకడబూరు:** మండల కేంద్రంలో జరిగిన దళిత రక్షణ యాత్ర సభలో జిల్లా నాయకులు తిక్కన్న, డివైఎఫ్ఐ నాయకులు, కెవిపిఎస్ నాయకులు విజయ మ్మ, కరుణాకర్‌లు మాట్లాడారు.



మంత్రాలయంలో మాట్లాడుతున్న పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి



భగత్ సింగ్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు

నూతన విద్యావిధానంతో పాఠశాలలు మూసివేత

- ఎస్ఎఫ్ఐ జిల్లా 46వ ప్లీనరి సమావేశంలో వక్తలు - విద్యారంగ సమస్యలపై చదువుతూ పోరాడాలని పిలుపు

ప్రజాశక్తి - ఆలూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నూతన విద్యా విధానాలతో రాష్ట్రంలో వేల పాఠశాలలు మూతబడ్డాయని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నరసింహా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్‌లు అన్నారు. ఆదివారం ఆలూరులోని ఇబ్రహీం ఫంక్షన్ హల్ నందు ఎస్ఎఫ్ఐ జిల్లా 46వ ప్లీనరి సమావేశం నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప జెండా ఆవిష్కరణ చేసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు.

అనంతరం ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నరసింహా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్య విధానాన్ని దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోయిన ఎపిలో వైసిపి ప్రభుత్వం మొట్టమొదటిగా అమలు చేసిందన్నారు. నూతన విద్యావిధానంలో అనేక అభ్యంతరాలు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్ తన స్వార్థ రాజకీయాల కొరకు మోడీ ఆదేశాలను శిరసా వహిస్తూ తూచా తప్పకుండా అమలు చేస్తున్నడని పేర్కొన్నారు. అందులో భాగంగానే 3,4,5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేయడం, అంగన్‌వాడీ పిల్లలను పాఠశాలలో చేర్పించడం జరుగుతోందన్నారు. దూరంగా ఉన్న పాఠశాలకు వెళ్లడం, తరగతి గదిలో సంబంధిత ఉపాధ్యాయులు లేక పోవడంతో తల్లితండ్రులు కష్టమైనా కార్పొరేట్ పాఠశాలలకు పంపిస్తున్నారన్నారు. కర్నూలు జిల్లాలో కేవలం 47.7 శాతం అక్షరాస్యత ఉందంటే ఎంత వెనుకపడ్డమో అర్థమౌతోందన్నారు. పాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లాలో పశ్చిమ ప్రాంతాలలో ప్రతి గ్రామం, పట్టణాలలో వలసలు వెళ్లిన వారు ఉన్నారన్నారు. ఎస్ఎఫ్ఐగా పాలకులను,ప్రభుత్వాలను ప్రశ్నించి విద్యారంగ సమస్యలపై చదువుతూ పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న అరాచక పాలనలో మహిళలపై, దళితులపై హత్యలు, హత్యాచారాలు పెరుగుతున్నాయని, రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. డబుల్ ఇంజిన్‌తోనే సమస్యలను పరిష్కరించగలమని చెప్పే బిజెపి చిన్న రాష్ట్రమైన మణిపూర్ లో ఎందుకు సమస్యను పరిష్కరించడం లేదని అన్నారు. దేశంలో మత,జాతి, కుల రాజకీయాలు చేస్తూ దేశాన్ని నాశనం చేస్తున్న బిజెపి రాజకీయాలను తిప్పికొట్టేందుకు విద్యార్థులు, యువత ముందుండి పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు షాకీర్,జిల్లా కార్యదర్శి అబ్దుల్లా,జిల్లా ఉపాధ్యక్షులు శీను, సాయి,సహాయ కార్యదర్సులు ఆమర్, రవి,పోతురాజు,మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మైన,గోవర్ధన్,వినోద్,గిరి పాల్గొన్నారు.





మాట్లాడుతున్న మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహా, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

ప్రణాళికతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

- ప్రతిభ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ చెన్నాపురం వెంకటేశ్వర్లు



ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రణాళిక ద్వారానే విద్యార్థులకు భవిష్యత్తును అందించవచ్చునని ప్రతిభ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ చెన్నాపురం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ తమ కోచింగ్ సెంటర్‌లో నవోదయ, సైనిక్, గురుకుల, మోడల్ స్కూల్‌లకు ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. హాస్టల్ వసతి కలదని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నిరంతర బోధన నిర్వహిస్తున్నామన్నారు. మొదటి సంవత్స రంలోనే నవోదయ నందు ఒక సీటు సాధించడం జరిగిందని, సైనిక్ స్కూల్ నందు ఒక సీటు సాధించడం జరిగిందని, గురుకుల నందు 12 సీట్లు సాధించడం జరిగిందన్నారు. మరిన్ని అనుభవాలతో మెరుగైన విద్యనందించి ఎక్కువ సీట్లు సాధిస్తామన్నారు.

గొర్రెల మందపై చిరుత దాడి

- గొర్రె, మేక మృతి

- అధికారులు పట్టించుకోవడం లేదని బాధితులు ఆవేదన

ప్రజాశక్తి -పెద్దకడబూరు



ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్

గొర్రెల మందలపై చిరుత పులి దాడి ఒక గొర్రెను, ఒక మేకను బలితీసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల మేరకు.. మండల పరిధిలోని గవిగట్టు, ఉలికనుమ గ్రామాల్లో ఆదివారం తెల్లవారు జామున గొర్రెల మందలపై చిరుతపులి దాడి చేసి రెండు గొర్రెలను చంపింది. ఉదయం కాపరులు చూడగా చిరుత దాడి చేసి చంపిందని గుర్తించారు. ఈఘటనపై గొర్రెల ఫెడరేషన్ జిల్లా డైరెక్టర్ కెపి.ఎల్లప్ప ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొ న్నారు. అధికారులు వెంటనే ఈ సమస్య మీద చర్యలు తీసుకోని, గొర్రెల కాపరులకు ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - ఆదోని



భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ శాంత, జయ మనోజ్ కుమార్ రెడ్డి

ఆదోని పట్టణంలో రూ.22 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని మున్సిపల్ చైర్పర్సన్ శాంత, వైసీపీ నాయకుడు జయ మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 27వ వార్డు, 34 వ వార్డు, 11వ వార్డులలో వివిధ అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ బోయ శాంత అధ్యక్షతన భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వార్డుల్లోనూ మున్సిపల్ జనరల్ ఫండ్స్‌తో పాటు ముఖ్యమంత్రి మంజూరు చేస్తున్న వార్డుకు 20 లక్షల రూపాయలు నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే కాంట్రాక్టర్లకు కూడా సకాలంలో బిల్లు అందుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజలు తమవంతుగా పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇంకా ఆదోని నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఎంఎంజి గౌస్, నరసిం హులు, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు నాగభూషణం రెడ్డి, కౌన్సిలర్లు సందీప్ రెడ్డి, సురేష్, నాయకులు సన్నీ ఉన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లు

- వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రికి రెండు కళ్ళు లాంటివని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుంభళనూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఒకవైపు సంక్షేమ పథకాలు అందిస్తూనే, సచివాలయం పరిధిలో 20 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇవే కాకుండా అనేక నిధులతో అభివృద్ధిని ముందుకు జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు నిర్మాణ పనులు కూడా వేగవంతంగా జరిగేలా కృషి చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, ఉరుకుంద చైర్మన్ నాగరాజ్ గౌడ్, ఎంపీపీ అమ్రేష్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కో ఆప్షన్ నెంబర్ మాబు సాబ్, హాల్వి చెన్నప్ప అనిల్ కుమార్, బుచ్చిరాజు, సూరిబాబు, చక్రవర్తి ఆయా గ్రామ సర్పంచులు పాల్ దినకరన్, వీరేష్ గోపాల్ రెడ్డి, సిద్దేశ్, నాయకులు తిక్కయ్య చౌదరి, బసవరాజు, అబ్దుల్ సమద్, అవతారం, భీమేష్, ఎంపిడిఓ సుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై ప్రదీప్

అక్రమ కేసులకు బాబు భయపడడు : కోట్ల



ప్రజాశక్తి - హోళగుంద

అక్రమ కేసులకు తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భయపడే ప్రసక్తేలేదని ఆలూరు తెదేపా ఇంచార్జి కోట్ల సుజాతమ్మ అన్నారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుకు పెరుగుతున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక రాజకీయంగా దెబ్బ తీయాలనే దురుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించి సంబరప డుతున్నాడని అన్నారు. నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే ప్రతిచోట పోలీసులతో అడ్డంకి సృష్టించి ఆటంకాలు కలిగించడం బాధాకరమన్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనుకుని ఉంటే జగన్మో హన్ రెడ్డి పాదయాత్ర చేసేవాడా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి కుయుక్తులు మాని రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి చిన్నారి శేషగిరి, రఘు ప్రసాద్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వీరేంద్ర, కాకి సీతయ్య నాగేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని కర్నూలు రోడ్డులోని ఉన్న గ్రాండ్ మహల్ ఫ్యామిలీ హోటల్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా గోపి చారిటబుల్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని హోటల్ నిర్వాహకులు షరీఫ్, మహబూబ్ బాషాల ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు దాదాపు 50 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రాండ్ మహల్ మొదటి వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్, రఫిక్, శామ్, తిరుమల, బాషా తదితరులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న యాజమాన్యం

రాఘవేంద్ర కళాశాల గుర్తింపు రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-ఆలూరు

విద్యార్థునుల,తల్లిదండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తించిన కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకొని రాఘ వేంద్ర డిగ్రీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని సిఐటియు మండల ఉపాధ్య క్షుడు షాకీర్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు కేంద్రం లో ఉన్న శ్రీ రాఘవేంద్ర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థినుల, తల్లిద ండ్రుల పట్ల దురుసుగా ప్రవర్తిం చడం, సర్టిఫికెట్లు అడిగితే ఇష్టం వచ్చినప్పుడు వస్తారా అని బెదిరించడం సరికాద న్నారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవా లని, కళాశాల గుర్తింపును రద్దు చేయా లనీ అధికారులను డిమాండ్ చేసారు.

శ్రీ మఠంలో కన్నడ సినీ నటి హరిప్రియ

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామిని కన్నడ సినీ నటి హరిప్రియ ఆదివారం భర్తతో కలిసి దర్శించుకున్నారు.

దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీ మఠం ఆధ్యాత్మిక అభివృద్ధి కార్యాలయ సిబ్బంది తంబిస్వామి కుర్డీ జయతీర్థ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రుని మూల బందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆమెకు చీర రవికతో పాటు ఫల మంత్రాక్షతలు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

వైసిపి పని అయిపోయింది

- టిడిపి మంత్రాలయం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి - కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి - విలేకరులు

మంత్రాలయం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వేస్తున్న డ్రామాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని నమ్మే పరిస్థితి లేదని, వైసిపి పని అయిపోయిందని టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిలు అన్నారు. ఆదివారం 'చంద్రబాబుకు మేము సైతం' అంటూ తిక్కారెడ్డి అధ్వర్యంలో 13వ రోజు రీలే నిరహార దీక్షకు కురువ కులస్తులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కురువ కులస్తులు డోళ్ళులతో, గోరవయ్యలు నృత్యంతో సంఘీభావం తెలిపారు. ముఖ్యఅతిథిగా హజరైన కేంద్ర మాజీ మంత్రి, టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్తు చైర్మన్ బత్తిన వెంకటరాముడులు పాల్గొన్నారు. ముందుగా కురుబల ఆరాధ్య గురువు కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జైలులో ప్రాణహాని ఉందని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జగన్ జైలు జీవితం గడిపినందుకు ఆ మరకను చంద్రబాబుకు అంటించడానికే కుట్ర చేస్తున్నారని అన్నారు. టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ జగన్ పాలన వల్ల రాష్ట్రం సర్వనాశనం అయిందని అన్నారు. చంద్రబాబు పరిశ్రమలు తీసుకొవచ్చి రాష్ట్రాన్ని ఐటిగా మారిస్తే..! జగన్ మాత్రం సహజ వనరులను దోపిడి చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారని ఎద్దేవా చేశారు. జగన్ చిన్నాన్న మాజీ మంత్రి, వై.యస్. వివేకానంద రెడ్డి హత్య కేసులో.. ఏ 8 గా ముద్దాయిగా ఉన్న కడప ఎంపీ వై.ఎస్. అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే కర్నూలులో పోలీసు బలగాలు అడ్డుకున్నారని, జగన్ చట్టాన్ని తన చుట్టంగా మార్చుకున్నారని పోలీసు వ్యవస్థ జగన్ సర్కార్‌కు దాసోహంగా మారిందని ఆరోపించారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్ట్ లైన వేదవతి, గుండ్రెవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు.



మాట్లాడుతున్న కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి

చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు శివబాల రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరవ రమాకాంతరెడ్డి, పన్నగ వెంకటేష్ స్వామి ఎ వి ం మ గ ్ న ా ం ్ ం నియోజకవర్గం టిడిపి నేతలు ఆరవీటి సుధాకర్ శెట్టి, కదిరి కోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు కె. తిమ్మాపురం కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

దీక్షకు మద్దతుగా సంఘీ భావంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని తెలుగు రైతు ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, భరద్వాజ్ శెట్ట, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు బాపురం సుదీర్ రెడ్డి,చావిడి వెంకటేష్, బిసి సెల్ అధ్యక్షులు మాధవరం అమర్నత్ రెడ్డి,అశోక్ రెడ్డి, విజయ్ రామిరెడ్డి, గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మిగనూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి పట్టిన ఒక జలగ అని మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు డాక్టర్ బివి జయ నాగేశ్వర రెడ్డి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు చల్లా వరుణ్ విమర్శించారు. పట్టణంలోని సోమప్ప సర్కిల్లో బీవీ నాయకత్వంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 12వ రోజుకు చేరాయి. ఆదివారం జనసేన పార్టీ సీనియర్ నాయకులు చల్లా వరుణ్ జనసేన పార్టీ నాయ కులు, కార్యకర్తలతో కలిసి వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

ఆదోని : అక్రమంగా అరెస్టు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని వెంటనే విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి మీనాక్షి నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా బసాపురం గ్రామంలో ఇన్చార్జీ మీనాక్షి నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించి ఎల్ఎల్సి కాలువలో జల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మీనాక్షి నాయుడు మాట్లాడారు. సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, బసాపురం రామస్వామి, సత్యన్న, లక్ష్మినారాయణ, బుద్ధారెడ్డి, వాల్మీకి వెంకటేష్, తిమ్మప్ప, యువ నాయకులు భూపాల్ చౌదరీ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, మారుతి నాయుడు, ప్రతాప్ రెడ్డి, మాదిరే వీరేశ్, చాగి మల్లికార్జున, మభాషా, బసవ,సత్యన్న ,గానేకల్ విరుపాక్షి,అయ్యన్న ఉన్నారు. **తెలుగు యువత ఆధ్వర్యంలో ..** ఆదోనిలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర 12వ రోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. దీక్ష శిబిరంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి, ప్రతాప్ రెడ్డి, రాము, చక్రవర్తి, ఉరుకుందు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆద్యక్షుడు సూర్య, నూర్, గణేష్, మహబూబ్ సంఘీభావంగా కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఉమాపతి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్ చౌదరి, తెలుగు యువత మండల అధ్యక్షుడు వీరేంద్ర, మల్లికార్జున, బసాపురం రామస్వామి, శివప్ప, తిమ్మప్ప, బసవ, బుద్ధా రెడ్డి, మాదిరే వీరేష్, హాన్వల్ బాష, వాల్మీకి వెంకటేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆలూరు: రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేస్తూన్న సైకో జగన్ కి హిట్లర్ కు పట్టిన గతే పడుతుందని మాజీ ఎమ్మెల్యే ఆలూరు టిడిపి ఇంచార్జీ కోట్ల సుజాతమ్మ విమర్శించారు.కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాహారదీక్షలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపి కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడారు. మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కష్టం నాయుడు, పెద్దహెూతూరు భీమప్ప చౌదరి, యంపిటిసి రజనీ, మాజీ వైస్ యంపిపి వెంకటేష్, హలహర్వి శ్రీధర్, వెంకటేష్ చౌదరి, నగరడోన కష్ణప్ప, మారుతి చౌదరి, రాఘవేంద్ర, బాలరామచౌదరి, మాజీ యంపిటిసి లింగప్ప, రవి కుమార్ చౌదరి, రంగనాయకులు, నరసింహలు, చిన్న కృష్ణమ నాయుడు, వరద రాజులు, కమలాకర్ పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో..



ఆదోనిలో..



ఆలూరులో..

వైభవంగా దక్షిణామూర్తి రథోత్సవం

ప్రజాశక్తి - ఆస్పరి

మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో వెలసిన శ్రీ దక్షిణామూర్తి స్వామి రథోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం శ్రీ దక్షిణామూర్తి స్వామి 31వ ఆరాధోత్సవం పరిష్కరించుకొని స్వామి వారి ఆలయంలో స్వామి సమాధికి ప్రభాత సేవ, గాయత్రి మాత మహా యజ్ఞానాన్ని నిర్వహించారు. సాయంత్రం శివారెడ్డి ఇంటి నుండి కుంభోత్సవాన్ని ఆలయానికి తీసుకుని రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నతరం రథోత్సవంపై స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఆలయం నుండి ఈశ్వర దేవాలయం వరకు జైజై ద్వానుల మధ్య కనులు పండుగగా రథోత్సవం జరిగింది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,సర్పంచ్ లక్ష్మి,వైస్ ఎంపీపీ చంద్రకళ, గ్రామ పెద్దలు రవి రెడ్డి,రాజన్న గౌడ్,రవి ప్రకాష్ రెడ్డి, కౌలుట్లయ్య,తిక్కయ్య,బద్రి, భాషా పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IV ADDITIONAL DISTRICT JUDGE: KURNOOL

I.A.No.71/2021 in O.S.No. 30/2021

శ్రీమతి M. పద్మ rep. by her G.P.A. Holder
శ్రీమతి M. మౌనిక ...Petitioner/Plaintiff

Vs

శ్రీమతి M. లక్ష్మి దేవమ్మ మరియు 14 ఇతరులు
... Respondents/Defendants

6వ మరియు 15వ రెస్పాండెంట్ లకు నోటీసు :

6వ రెస్పాండెంట్: **మాదాల శివ రామకృష్ణ,** S/o. లేట్ M. వెంకట నరసయ్య, R/o. H.No.2-100, మాసా మసీద్ P.O., మామిదలపాడు (వి), కర్నూల్.

15వ రెస్పాండెంట్: **శ్రీమతి వెంకట రమణమ్మ,** W/o. లేట్ నాదెండ్ల రంగయ్య నాయుడు, D/o. లేట్ మాదాల కొండయ్య, H.No.51-971-1, మునిసిపల్ ఎంప్లాయిస్ కాలనీ, S.A.P. Camp, కర్నూల్.

నోటీసు

ఇందుమూలముగా పైన కనబరచిన పిటిషన్ లోని 6వ మరియు 15వ రెస్పాండెంట్లు ఐన మీకు తెలియజేయడమేమనగా పైన కనబరచిన పిటీషనరు తమ కుటుంబ ఆస్తులలో తన భాగము కోరుతూ మీపై మరియు ఇతరులపై దాఖలు చేసిన పై దావాలో పిటీషను ఆస్తులలోని బాడుగదారులను కోర్టునందు బాడుగను డిపాజిట్ చేయమని ఆర్డరుజారీ కొరకై పిటీషనర్ దాఖలు చేసిన I.A.No.71/2021 in O.S.NO. 30/2021 పిటీషనులో మీపై నోటీసు జారీకై 16-10-2023వ తేదీకి వాయిదా ఉన్నది. పై పిటీషనుపై మీకేమైనా ఆక్షేపణలున్న యడల 16-10-2023 వ తేదీ ఉదయం 10-30 ని. లకు పై కోర్టు ముందు ఖుద్దునగానీ, వకీలు ద్వారా కానీ హాజరై తెలుపుకోగలరు. అట్లుకానిపక్షమున, పై పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుపడమైనది.

(BY THE ORDER OF THE COURT)

M. INDRA VIJAYA RAO, B.A.B.L.
Advocate for Plaintiff
41/473-K, Opp: District Court.
Kurnool 518001 (A.P.)
9491408389, 08518-222246

ప్రజాశక్తి
సోమవారం 25 సెప్టెంబర్ 2023 5
నంద్యాల





మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

దారి పొడవునా గుంతలే...

- ఏళ్ల తరబడిగా మరమ్మతులకు నోచని రహదారులు - ఇటీవల వర్షాలకు కుంటలను తలపిస్తున్న వైనం
- ప్రమాదాల బారిన వాహనదారులు, ప్రయాణికులు - పట్టించుకోని పాలకులు, అధికారులు


చిన్న కంబలూరు-సిరివెళ్ల ప్రధాన రహదారిలో గుంతలు


గుంతల్లో వర్షపు నీరు నిలిచి కుంటను తలపిస్తున్న చందలూరు-మందలూరు ప్రధాన రహదారి

ప్రజాశక్తి - రుద్రవరం

రహదారులు ప్రగతికి బాటలు, అభివృద్ధికి చిహ్నాలని చెప్పుకునే ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాలలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందాయి. రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. గుంతలమయం కావడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఆటోలు, ద్విచక్ర వాహనదారులకు దెబ్బతిన్న రహదారులపై ప్రయాణం నరకయాతనగా మారింది.

రుద్రవరం మండలంలోని ఆర్అండ్బి రోడ్లతో పాటు మందలూరు, చందలూరు మీదుగా ఆళ్లగడ్డకు వెళ్లే ప్రధాన రహదారి, నాగిరెడ్డిపల్లె నుంచి దాదాపు 5 కిలోమీటర్లు రోడ్డు పేరూరు వరకు, చిన్నకంబలూరు మెట్ట నుండి 3 కిలోమీటర్లు, సిరివెళ్ల మార్గమధ్యలోని ఆర్అండ్బి ప్రధాన రహదారి దెబ్బతిని దారుణంగా మారింది. ఆర్అండ్బి ప్రధాన రహదారుల్లో వాహనదారులు, ప్రయాణికులు నిత్యం ప్రయాణం చేయాల్సి ఉంది. గుంతలమయమై రహదారులు అధ్వానంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మందలూరు నుంచి చందలూరు మీదుగా మాచినేని పల్లె వరకు దాదాపు 8 కిలోమీటర్ల మేర రోడ్డు గుంతలు పడింది. పేరూరు నుండి నాగిరెడ్డి పల్లె మీదుగా మండల కేంద్రం రుద్రవరం చేరుకోవాలన్నా, ఆళ్లగడ్డకు పనుల నిమిత్తం వెళ్లాలన్నా గుంతలమయమైన ప్రధాన రహదారిలో ప్రయాణం సాగించాల్సి ఉంది. చిన్నకంబలూరు–సిరివెళ్ల మార్గమధ్యలో, రుద్రవరం నుండి నరసాపురం ప్రధాన రహదారి కంకర తేలి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. అలాగే ఈ గ్రామాల పరిధిలోని రైతులు, కూలీలు పంట పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్అండ్బి ప్రధాన రహదారులు దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా అటు పాలకులు గానీ ఇటు సంబంధిత అధికారులు గానీ పట్టించుకున్న పాపాన పోలేదని ప్రయాణికులు, వాహనదారులు, ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు.

వర్షాలకు కుంటలను తలపిస్తున్న రహదారులు

ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీళ్లు నిలిచాయి. దీంతో రహదారి కుంటలను తలపిస్తున్నాయి. రహదారిలో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు చోటు చేసుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో కొందరు క్షతగాత్రులు అవుతుండగా, మరి కొందరు ప్రాణాలు కోల్పోతున్న ఘటనల ఉన్నాయి. అనేక సందర్భాల్లో పాలకులు, జిల్లా అధికారులు మండలంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారుల్లో రాకపోకలు సాగిస్తుంటారు. రహదారులను చూసీ చూడనట్లే వెళ్ళిపోతుంటారు తప్ప మరమ్మతులపై దృష్టి సారించిన దాఖలాలు లేవని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో సమావేశాలు, సభలు నిర్వహించిన సందర్భాలలో పాలకులు రహదారులకు మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు చేపడతారని మాటలు చెబుతున్నారే తప్పా సంవత్సరాలు గడుస్తున్నా ఆచరణకు మాత్రం నోచుకోవడం లేదు. పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయే తప్ప రహదారులు మాత్రం మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి రహదారుల మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రయాణికులు, ఆయా గ్రామాల రైతులు, కూలీలు, ప్రజలు కోరుతున్నారు.

ప్రజా ప్రతినిధులకు ప్రజల ఇబ్బందులు కనబడటం లేదు



ప్రజల ఇబ్బందులు ప్రజాప్రతినిధులకు కనపడడం లేదు. ఓట్లప్పుడు మాత్రమే అవి చేస్తాం, ఇవి చేస్తాం అంటారు. చందలూరు, మందలూరు రోడ్డు దెబ్బతిని ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్డుపై నీరు నిలవడంతో ఎక్కడ గుంతలు ఉన్నాయో గుర్తించలేక వాహనాలు అదుపుతప్పి కింద పడి గాయపడుతున్నారు. రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి.

- బోయ రమణయ్య, యువకుడు, చందలూరు గ్రామం.

ఎక్కడ చూసినా మోకాటి లోతు గుంతలే...



మాచినేనిపల్లె గ్రామం నుంచి చందలూరు, మందలూరు గ్రామాల మీదుగా ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె రోడ్డు వరకు రోడ్డు పూర్తిగా దెబ్బతినింది. ఎక్కడ చూసినా మోకాలి లోతు గుంతలు ఉన్నాయి. ఈ దారి వెంట ప్రయాణం చేయాలంటే ప్రాణాలతో చెలగాటం ఆడినట్లే. ఎప్పుడు ఏ గుంతలో పడతామో తెలియదు. రోడ్డు మరమ్మతులు చేయించాలి.

- లింగమయ్య, రైతు. చందలూరు.

నా చిన్నప్పటి నుండి రోడ్లు ఇలాగే ఉన్నాయి..



నేను చిన్నప్పుడు నుంచి చూస్తున్నాను. రోడ్లు అప్పటి నుంచి ఇప్పటి వరకు అలాగే ఉన్నాయి. నాయకులు, అధికారులు రోడ్లపై ఇలాగే వస్తూ ప్రయాణం చేస్తున్నారు. వారికి మా ఇబ్బందులు కనపడటం లేదు. రోడ్డు మరమ్మతులు మాత్రం చేపట్టడం లేదు. కొత్త రోడ్లు వేయాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

- శివ, మందలూరు గ్రామం.

విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు



మాచినేని పల్లె గ్రామం నుంచి చందలూరు, మందలూరు గ్రామాల మీదుగా ఆళ్లగడ్డకు వెళ్లే ప్రధాన రహదారిలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. విద్యార్థులు పాఠశాలలకు ఎన్నో ఇబ్బందులు పడి వెళ్లాల్సి వస్తుంది. రోడ్డుకు నిధులు కేటాయించి వెంటనే మరమ్మతులు చేయించాలి.

- రవి, చందలూరు గ్రామం.

కొరటాల ఆశయాలను సాధించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

ప్రజాశక్తి - ఆత్మకూరు

సిపిఎం అగ్ర నాయకుల్లో ఒకరైన కొరటాల సత్యనారాయణ ఆశయాలను నాయకులు, కార్యకర్తలు ముందుకు తీసుకువెళ్లాలని పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని డాక్టర్ ఏ ధనుంజయ మీటింగ్ హాల్లో కామ్రేడ్ కొరటాల సత్య నారాయణ శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు జిల్లా అమృతలూరు మండలం ప్యాపరు గ్రామంలో పిచ్చయ్య, శేషమ్మలకు కొరటాల సత్యనారాయణ జన్మించారన్నారు. ఆయన పుట్టింది భూస్వామ్య కుటుంబంలోనైనా ప్రజల మధ్య పెరిగారని, శ్రామిక జనం కోసం పని చేశారని తెలిపారు. హైస్కూల్లో డి టెన్షన్ విధానానికి వ్యతిరేకంగా 11 రోజులు విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించారని చెప్పారు. ఆయన వయస్సు రిత్యా పెద్ద వారైనా, సీనియర్ కమ్యూనిస్టు అయినా జూనియర్లతో, యువతీ యువకులతో కలిసిపోయే వారని తెలిపారు. ఆయన క్షేత్రస్థాయి నుంచి పైకి ఎదిగి వచ్చిన నాయకుడని చెప్పారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని కమ్యూనిస్టు పార్టీ వైపు, రాజకీయాల వైపు ఆకర్షితులై తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని రైతు, చేనేత రంగాల్లో పోరాట యోధుడిగా ఎనలేని కృషి చేశారని అన్నారు. 1952లో తెనాలి ఎంపీగా పోటీ చేసి కేవలం 1100 స్వల్ప ఓట్ల మెజార్టీతో ఓడి పోయారని, ఆ తరువాత 1962, 1978లో రేపల్లె శాసనసభ్యులుగా గెలిచి ఉమ్మడి రాష్ట్రంలోని కష్టజీవుల సమస్యలపై చట్టసభలో గళం విప్పారని తెలిపారు. విప్లవోద్యమానికి అంకితమై పని చేసిన ఆయన స్ఫూర్తి ఈ తరానికి ఎంతగానో తోడ్పడు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎ.రాజశేఖర్, పట్టణ కార్యదర్శి ఏ.రణధీర్, మండల కార్యదర్శి నరసింహ నాయక్, నాయకులు ఎం.రజాక్, డి.రామ్ నాయక్, ఎ.సురేంద్ర, ఎస్.స్వాములు, సద్దాం హుసేన్, దినేష్, మాబాష, వీరన్న, పాల శివుడు, గణపతి, రఫీ, రవి, రైట్ బాషా, రాంబాబు, సిలార్ తదితరులు పాల్గొన్నారు.

రబీకి శనగ విత్తనాలు సిద్ధం

- జిల్లాకు 28,747 వేల క్వింటాళ్లు మంజూరు
- ఆర్బికెలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం
- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఈ ఏడాది రబీ సాగుకు సంబంధించి రైతాంగానికి అవసరమైన పప్పు శనగ విత్తనాలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి టి. మోహన్ రావు తెలిపారు. అవసరమైన రైతాంగం ఆర్బికెలలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శనగ జెజి–11 రకం నంద్యాల జిల్లాకు 23,747 క్వింటాళ్లు 40 శాతం రాయితీపై కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వారు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ విత్తనాలను డి క్రిష్ యాప్ ద్వారా పంపిణీ చేయుటకు జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నుండి మండలాల వారీగా వారికి కావాల్సినంత విత్తనాన్ని కేటాయించినట్లు చెప్పారు. తదుపరి మండల వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాలకు విభజించి ఏపీ సీడ్స్ ద్వారా ఆర్బికెలలో నిలువలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రంకు వెళ్లి పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అలాగే కంటింజెన్సీ గతంలో జొన్న ఇవ్వలేదని, ఈ ఏడాది 80 శాతం సబ్సిడీ కింద జొన్న 886 క్వింటాళ్ల రైతు భరోసా కేంద్రాల ద్వారా గత వారం నుండి రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్లో వర్షాలు పూర్తిస్థాయిలో పడకపోవడం వలన రైతులు అత్యధికంగా పంటలు సాగు చేసు కోలేదని, వారి కోసం 80 శాతం సబ్సిడీతో జొన్న విత్తనాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటి వరకు సాగు చేసుకోకుండా బీడు ఉన్న పొలాల రైతులు, ఖరీఫ్లో సాగు చేసుకుని పంటలు ఎండిపోయిన పొలాల రైతులు ఈ సబ్సిడీ విత్తనాలకు అర్హులని తెలిపారు. జిల్లాలో గతేడాది రబీలో 14 వేల క్వింటాళ్లు శనగ విత్తనాలు కేటాయిస్తే ఈ ఏడాది రెట్టింపుగా దాదాపు 28,747 క్వింటాళ్లు 40 శాతం రాయితీపై ప్రభుత్వం రైతులకు అందజేస్తుందని పేర్కొన్నారు.

మహానంది మండలంలో భారీ వర్షం

- ఉప్పొంగిన పాలేరు వాగు - వాహనాల రాకపోకలకు అంతరాయం
- బండి ఆత్మకూరు మండలంలో వాగు దాటుతూ వ్యక్తి గల్లంతు


ఉధృతంగా ప్రవహిస్తున్న పాలేరు వాగు

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. బోయలకుంట్ల, మహానంది క్షేత్రానికి వెళ్లే రహదారిలోని పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు, ఈ దారిలో మహానందికి వెళ్లే భక్తుల రాకపోకలు నిలిచిపోయాయి. పాలేరు వాగు వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో వాహనదారులు, ప్రజలు అవస్థలు పడ్డారు. పాలేరు వాగుపై వంతెనకు చాలా కాలం నుండి మరమ్మతులు చేయకపోవడంతో శిథిలావస్థకు చేరింది. దీంతో పాటు వంతెన పైన రోడ్డు కూడా చాలా అధ్వానంగా ఉంది. వంతెన కింద కూడా నీరు పోయేదానికి చెట్ల కొమ్మలు, రాళ్ళు అడ్డంగా వుండటం వల్ల చిన్నపాటి వర్షాలు కురిసినా నీటి ప్రవాహం రోడ్డుపై ఉధృతంగా ప్రవహిస్తుంది. పాలేరు వాగు ఉదతంగా ప్రవహించడంతో మండలంలోని నందిపల్లె గ్రామం వద్ద బ్రిడ్జిపైన నీరు చేరి ప్రవహిస్తుంది. అటుగా వెళ్లే వాహన దారులు గ్రామం నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి వంతెనకు, రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

నల్లమల అడవి ప్రాంతంలో వజ్రాల అన్వేషణ

మండలంలోని గాజులపల్లె గ్రామ సమీపంలోని నంద్యాల–గిద్దలూరు జాతీయ రహదారి నల్లమల్ల అడవిలో గల శ్రీ సర్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయ పరిసర ప్రాంతంలో వాగు వద్ద వజ్రాల అన్వేషణకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో ఈ ప్రాంతానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వజ్రాలను అన్వేషిస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు ఈ ప్రాంతంలో వజ్రాలు దొరుకుతాయని ప్రజల నమ్మకం. పలు జిల్లాల నుండి ప్రజలు వచ్చి వారి అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు.

జిసి పాలెం పెద్ద వాగు దాటుతూ ఒక వ్యక్తి గల్లంతు

బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండలం జిసి పాలెం–నారాయణపురం గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగును దాటుతూ వ్యక్తి గల్లంతయిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. పెద్ద వాగు నల్లమల అడవి నుండి జిసి పాలెం గ్రామం మీదుగా ప్రవహిస్తుంది. రెండు రోజులుగా నల్లమల అడవిలో భారీగా కురిసిన వర్షాలకు వాగుకు వరద పోటెత్తింది. జిసి పాలెం గ్రామానికి చెందిన నర్సప్ప (45) నారాయణపురం గ్రామంలో తడికలు అల్లేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా వాగు దాటుతూ ప్రమాద వశాత్తు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయాడు. నరసప్పకు భార్య, ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. గల్లంతైన నరసప్ప కోసం బంధువులు, గ్రామస్తులు గాలించినా అచూకీ లభించలదేఉ. విషయం తెలుసుకున్న విఆర్ఒ ఈశ్వర్ పరిస్థితిని సమీక్షించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న జిసి పాలెం పెద్ద వాగు, గల్లంతయిన నర్సప్ప (ఫైల్)


వివాహ వేడుకలో పాల్గొన్న శిల్పా కార్తీక్ రెడ్డి, శిల్పా భువనేశ్వర రెడ్డి

అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధం : శిల్పా కార్తీక్ రెడ్డి

ప్రజాశక్తి - వెలుగోడు : వైసిపి అధిష్టానం ఆదేశిస్తే తన తండ్రి శిల్పా చక్రపాణి రెడ్డి మాట జవదాటకుండా శ్రీశైలం నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి తను సిద్ధంగా ఉన్నట్లు శిల్పా కార్తీక్ రెడ్డి తెలిపారు. ఆదివారం వెలుగోడు పట్టణంలో ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎంపిపి పదవికి లాలం రమేష్ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి శిల్పా కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జాతీయ నాయకుడని చెప్పుకునే చంద్రబాబు జైలుకు వెళ్ళితే ప్రజలలో ఎటువంటి బాధ లేదన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో శిక్ష అనుభవించిక తప్పదన్నారు. నారా లోకేష్ పరిస్థితిపై టిడిపి నాయకులకే అర్థం కావడం లేదన్నారు. ఇక్కడ నియోజకవర్గంలో ఒకాయన 'ఇది నా అడ్డా' అని చెప్పుకునే భ్రమలోనే తిరుగుతున్నారని తెలిపారు. అంతకుముందు ఎంపిపి రమేష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం రేగడగూడూరులోని ఓ వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శిల్పా భువనేశ్వర రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, అంబాల ప్రభాకర్ రెడ్డి, కాంట్రాక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ పారిశుధ్య కార్మిక అవార్డుకు సుబ్రమణ్యం ఎంపిక


సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - బనగానపల్లె : బనగానపల్లె గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుడు సుబ్రహ్మణ్యం జగనన్న స్వచ్ఛ సంకల్పం రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైనట్లు ఎంపీడీవో శివరామయ్య ఆదివారం తెలిపారు. సోమవారం విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనరేట్ ప్రాంగణంలో ఈ అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - రుద్రవరం : రుద్రవరం విద్యుత్తు సబ్ స్టేషన్ నుంచి నేడు సోమవారం మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాఘవేంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ రుద్రవరం సబ్ స్టేషన్లో కొత్తగా 8 ఎంఏ ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్ ఇస్తున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మూకుమ్మడి సెలవుల్లోకి తహసీల్దార్లు..?

- జెసి అనుచిత వాఖ్యలపై మనస్థాపం..
- కలెక్టర్, జెసిని కలిసి బాధలు వివరించే అవకాశం

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది మూకుమ్మడి సెలవుల్లోకి వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు కారణం అధిక పని ఒత్తిడి ఒక వైపు, మరోవైపు జెసి అనుచిత వాఖ్యలు. పగలు, రాత్రి, సెలవు దినాల్లో కూడా రాత్రి 1, 2 గంటల వరకు పని చేస్తున్న తమకు సరైన గౌరవం లేకుండా ఉన్నతాధికారులు ఇష్టానుసారంగా అనుచితంగా మాట్లాడుతూ కించపరుస్తున్నారని తహసీల్దార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయిలో అనేక సమస్యలు ఉంటున్నాయి. కొన్ని మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల్లో సిబ్బంది కొరత పట్టి పీడిస్తుంది. వీటన్నింటికీ పరిష్కారం చూపకుండా ఉన్న సిబ్బందిపై తీవ్ర పని ఒత్తిడి పెంచడం పట్ల మానసికంగా దెబ్బ తింటున్నామని తహసీల్దార్లు చెబుతున్నారు. భూ రీ సర్వే పనులును వేగవంతంగా చేస్తున్నప్పటికీ సర్వే చేయించడంలో, కంప్యూటర్లో వాటి వివరాలు అప్లోడ్ చేయడంలో తీరిక లేకుండా పని చేస్తున్నామంటున్నారు. ఓటరు సర్వేలో నిర్లక్ష్యంగా ఉన్నామని మాపైన తప్పు చూపి బాధ్యులను చేయడం సమంజసం కాదనే అభిప్రాయం వారిలో వ్యక్తం అవుతుంది. సచివాలయం సిబ్బందిని, బిఎల్ఓలు నియమించారని కొన్ని సందర్భాల్లో సెల్ స్విచ్ ఆఫ్ చేసుకోవడం వలన వారి నుండి అప్ టు డేట్ సమాచారం ఉండటం లేదన్నారు. అంతమాత్రాన మా పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటున్నామని, లక్ష్యాలు పూర్తి కాకపోతే తహసీల్దార్లను సస్పెండ్ చేస్తామని ఉన్నతాధికారులు టెలీ కాన్ఫరెన్సుల్లో హెచ్చరికలు జారీ చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సెలవులు రోజుల్లో కుడా విధులు నిర్వహిస్తున్నామని, ఎలాంటి రెస్ట్ లేకుండా పని చేయడం వలన తీవ్ర ఒత్తిడికి లోనై శారీరకంగా, మానసికంగా కుంగి పోవడం తోపాటు ఆరోగ్యం దెబ్బతింటుంటున్నారు. ఇదే విషయంపై గత 4 రోజుల కిందట ఆయా మండలాల తహసీల్దార్లు సమావేశం అయ్యారు. మండలాల్లోని సమస్యలను, భూ రీ సర్వేలో ఎదురౌతున్న సమస్యలను, తమ బాధలను కలెక్టర్, జెసిల దృష్టికి తీసుకెళ్ళి, సెలవు దినాల్లో విధులకు మినహాయింపు ఇవ్వాలని కోరనున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఇక సర్వేయర్లు పరిస్థితి వర్ణనాతీతం..15, 20 రోజులు అయిన ఇంటికి వెళ్లలేని పరిస్థితి రాత్రింభవళ్లు తహసీల్దార్ కార్యాలయాలకే పరిమితి..రాత్రింభవళ్లు పని చేయడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు. గత నెలలో సర్వేయర్లు రీ సర్వే పనుల ఒత్తిడినుండి విముక్తి కల్పించాలని, ప్రతి గ్రామాన్ని రీ సర్వే చేయడానికి నెల రోజులు వ్యవధి ఇవ్వాలని సర్వేయర్లు మూకుమ్మడిగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చి నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ఇలాగే పని ఒత్తిడిని తగ్గించకుంటే సెలవుల్లో వెళ్ళడానికి కూడా వెనుకాడబోమనే అభిప్రాయం తహశీల్దార్లలో వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తుంది.


సమావేశమైన తహసీల్దార్లు (ఫైల్)

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మహానంది

మహానంది మండలంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు.. మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని నంద్యాల–గిద్దలూరు జాతీయ రహదారి ఆర్య భవన్ హెూటల్ సమీపంలోని రోడ్డులో ఆంజనేయపురానికి చెందిన వై.వెంకటరమణ (47) నడుచుకుంటూ ఇంటికి వెళ్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో ఆయన రోడ్డు మీద పడి తలకు తీవ్ర గాయామై రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

అహోబిలంలో జలపాతాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

నల్లమల అటవీ ప్రాంతంలోని అహోబిలం జలపాతాలు పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎగువ అహోబిలం అటవీ ప్రాంతంలో కొండలపై నుంచి జలపాతాలు జాలువారుతున్నాయి. ఎగువ అహోబిలంలోని ఆలయ వెనుక భాగాన, వరాహ నరసింహస్వామి ఆలయం వద్ద, ఆలయ ముందు భాగంలో రెండు కొండల మధ్య జలపాతాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రహ్లాదబడి జ్వాలా నరసింహస్వామి ఆలయం వద్ద ఎత్తైన కొండల నుంచి దూకుతున్న జలపాతాలు ప్రకృతి ప్రియులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ఆదివారం సెలవురోజు కావడంతో అహోబిల క్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చి జలపాతాలతో పాటు నల్లమల అందాలను ఆస్వాదించారు.




కొండలపై నుంచి జాలువారుతున్న జలపాతాలు


అహోబిలంలోని సెలయేరు వద్ద మాజీ ఎంపీ గంగుల


ఢిల్లీలో నారా లోకేష్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

నారా లోకేష్ను కలిసిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి ఢిల్లీలో ఉన్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను ఆదివారం కలిశారు. ఢిల్లీలో లోకేష్ పాదయాత్రపై చర్చించినట్లు మాజీ ఎమ్మెల్యే చరవాణి ద్వారా తెలిపారు. వచ్చే వారం నారా లోకేష్ తిరిగి యువగళం పాదయాత్రను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - బేతంచెర్ల

జిల్లాలో తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, మండల కార్యదర్శి రామ్మోహన్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో రైతు సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లాలో తీవ్ర వర్షాభావంతో కరువు ఛాయలు నెలకొన్నప్పటికీ ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. బేతంచెర్లను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన విత్తనాలను పూర్తి సబ్సిడీతో అందించాలని, పంటలు వేసి నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రైతులకు, కౌలు రైతులకు అన్ని రకాల రుణమాఫీ చేయాలని, వ్యవసాయ కూలీలు, పేద రైతులకు జీవనోపాధి కోసం ఉపాధి హామీ పథకం 100 రోజులు అదనంగా పనులు కల్పించి కరువు సహాయం కింద ప్రతి వ్యవసాయ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించాలన్నారు. రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేందుకు నేడు తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు కిష్టన్న, మా భాష, శీలన్న, పద్మావతమ్మ, గౌడు, సిపిఎం మండల కార్యదర్శి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

నేషనల్ హైవే పనులు అడ్డగింపు

- పంటలున్నాయి.. రైతులకు నెల రోజుల సమయమివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి - నందికొట్కూరు

నందికొట్కూర్ మండలంలోని పంట పొలాల్లో జరుగుతున్న నేషనల్ హైవే పనులను సిపిఎం నాయకులు, రైతులు ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పిపకీర్ సాహెబ్, బెస్తరాజు, టి.గోపాలకృష్ణ మాట్లాడుతూ వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు, కౌలు రైతులు పంటలు సాగు చేశారని తెలిపారు. పంటలు నెల రోజుల్లో చేతికి వస్తాయన్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో నేషనల్ హైవే కాంట్రాక్టర్ పంటలను తొలగించి పనులు చేపట్టడంతో చేతికి వచ్చిన పంటలు కోల్పోతారని, వేల రూపాయలు నష్టపోతారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి కాంట్రాక్టర్కు నచ్చజెప్పి నెల రోజులు సమయం ఇప్పించాలని, దిగుబడులు రైతుల చేతికి వస్తాయని తెలిపారు. నెలరోజులు గడువు ఇవ్వకపోతే ప్రతి రోజూ పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు రఫీ, మాసుం, షఫీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

చెంచులకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలి

- కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామ పంచాయతీలోని భ్రమరాంబ చెంచు కాలనీలోని చెంచు గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం డిమాండ్ చేశారు. ఆదివారం శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ, సుండి పెంట రాజీవ్ కాలనీ దగ్గర భ్రమరాంబ చెంచు కాలనీలో శిథిలమైన 25 మంది చెంచు కుటుంబాల గృహాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు గిరిజనుడు కుడుముల వీరయ్య ఇల్లు పూర్తిగా గోడలు పగిలిపోయి కూలిపోతున్నప్పటికీ గతి లేక ఆ ఇంట్లోనే ఉంటున్నారని, మిగతా ఇండ్లన్నీ స్లాబ్లు పగిలి గోడలు నెర్రలిచ్చి వర్షం వస్తే చెంచు గిరిజనులు ఆ ఇళ్లల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని ఉంటున్నారని చెప్పారు. పక్కనే ఐటిడిఎ ఆఫీస్ ఉన్నప్పటికీ చెంచుల సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే పిఒ స్పందించి చెంచుల గృహాలను పరిశీలించి కొత్తగా నిర్మాణం చేపట్టేలా జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో వీరయ్య, వీరమ్మ, చంద్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, చిన్న వీరమ్మ, నాగమ్మ, వెంకటమ్మ, లక్ష్మీ, నాగన్న, మల్లమ్మ, చెంచు గిరిజనులు పాల్గొన్నారు.



పూర్తిగా దెబ్బతిన్న చెంచుల గృహాలను పరిశీలిస్తున్న నాయకులు వై.ఆశీర్వాదం

చలో కలెక్టరేట్ను జయప్రదం చేయండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే చలో కలక్టరేట్లో భాగంగా నంద్యాల కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డక్క కుమార్ కోరారు. ఆదివారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో చలో కలెక్టరేట్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తరుణంలో రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యల గురించి చర్చ జరపాలని కోరారు. నాలుగున్నరేళ్ళ వైసిపి హయాంలో విద్యారంగంలో సమస్యలు తిష్ఠ వేశాయన్నారు. పేద విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు నేడు సమస్యల నిలయాలుగా ఉన్నాయని విమర్శించారు. పథకాల పేరుతో రాజకీయ లబ్దిపొందాలని చూస్తున్న వైసిపి ప్రభుత్వం వాటి అమలులో కూడా కోతలు విధిస్తున్నారని అన్నారు. చివరికి ఇంటర్ చదువుకునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేక ఉన్న ప్రభుత్వ భవనాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని తెలిపారు. హాస్టళ్ళకు కూడా నాడు నేడు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం దాని ఊసెత్తడం లేదని అన్నారు. సన్న బియ్యం మాటే మరిచిపోవడం గర్హనీయమన్నారు. ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో హాస్టళ్ళకు మెస్ చార్జీలను రూ.3 వేలకు పెంచాలని, పెండింగ్ కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి రూ. 20 పెంచాలని కోరారు. ఉన్నత విద్యలో జిఒ 77 తీసుకొచ్చి ఎయిడెడ్, ప్రయివేటులో చదువుకునే పిజి విద్యార్థులకు పథకాలు అమలు చేయకుండా ఉన్నత విద్యను దూరం చేశారని తెలిపారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం తీసుకొని వచ్చిన జాతీయ విద్యా విధానం రాష్ట్రంలో అమలు చేస్తూ తరగతుల విలీనం, నాలుగేళ్ళ డిగ్రీ లాంటి తిరోగమన విధానలను అమలుకు పూనుకుంటున్నారాన్నారు. విలీనంతో ఫౌండేషన్ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గి మూసివేతకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నాలుగేళ్ళ డిగ్రీ వలన విద్యార్థులకు ఒరిగిందేమి లేదని, తిరిగి పాత పద్ధతినే కొనసాగించాలని డిమాండ్ చేసారు. డిగ్రీ, పిజి కామన్ పరీక్షలను రద్దు చేయాలన్నారు. ఈ సమస్యలు అనేక సందర్భాలలో ప్రభుత్వానికి విన్నవించుకున్నా మొద్దునిద్ర పోతుందని, ప్రభుత్వ మొద్దునిద్ర వీడేందుకు ఈ నెల 26న జరిగే చలో కలక్టరేట్లకు విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరివర్ధన్, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలి

- జాగో ఆంధ్ర రాష్ట్ర కన్వీనర్ కెఎంఎ సుభాన్

ప్రజాశక్తి - నంద్యాల

ప్రస్తుతం దేశంలో దిగజారుతున్న లౌకిక, ప్రజాస్వామ్య విలువలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని, ఓటే అయుధమని, ఒక్క ఓటు హక్కుతో మాత్రమే వ్యవస్థలో మార్పు సాధ్యమని జాగో ఆంధ్ర రాష్ట్ర కన్వీనర్ కెఎంఎ.సుభాన్ అన్నారు. ప్రజాస్వామ్య లౌకిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాలలోనిరామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో 'నేటి దేశ పరిస్థితులు-మన బాధ్యతలు' అంశంపై సదస్సు ఐక్యవేదిక కన్వీనర్ ముహమ్మద్ అబులైస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఫాసిస్ట్ శక్తులను ఎదుర్కోవడానికి లౌకికవాదులు ప్రజాస్వామ్య వాదులు ఏకమై సిద్ధాంతపరంగా పోరాడాలన్నారు. బిజెపికి చేరువయ్యే పార్టీలను దూరంగా ఉంచాలని, ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, ఎస్డిపిఐ రాష్ట్ర కార్యదర్శి జనాబ్ ఫాజిల్ దేశాయ్, అమీర్ ఏ ముఖామి తబ్లిగి జమాత్ ముఫ్తీ రఫీ, జమాతె ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ సమద్, క్రిస్టియన్ జేఏసీ మోహన్, సిపిఐ ఫక్రుద్దీన్, సిఐటియు ముహమ్మద్ గౌస్, ఇన్సాఫ్ రియాజ్, జమియతే ఉలేమా మౌలానా ఖలీల్ సంగమి, అడ్వకేట్ డాక్టర్ జి బాలస్వామి, పూలే అంబేద్కర్ జ్ఞానకేంద్రం, ఐఆర్ఎస్ లక్కా భూషణం, కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మస్తాన్ ఖాన్, జనవిజ్ఞాన వేదిక డాక్టర్ జి నాగరాజు, జమాతే ఇస్లామీ సిఎం జకారియా, ఎరుకలి సేవా సంఘం నాగరాముడు, నాగార్జున, జన విజ్ఞాన వేదిక పి గోపాల్, ఫ్రూట్ మార్కెట్ జడ్ అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జాగో ఆంధ్ర రాష్ట్ర కన్వీనర్ కెఎంఎ సుభాన్



భూమా చంద్రశేఖర్ రెడ్డి మృతదేహం

వక్కిలేరులో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : పట్టణంలో గణేష్ నిమజ్జనం రోజు గల్లంతైన యువకుడు భూమా చంద్రశేఖర్ రెడ్డి మృతదేహం కోట కందుకూరు డ్యామ్ వద్ద లభ్యమైనట్లు పట్టణ సిఐ రమేష్ బాబు, ఎస్సై వెంకట్ రెడ్డిలు ఆదివారం తెలిపారు. శనివారం ఉదయం కర్నూలు విపత్తుల శాఖ సిబ్బంది బోటులో వకులా నదిలో సిఐ, ఎస్సైల ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు. చివరకు కోట కందుకూరు వద్ద ఉన్న డ్యామ్ వద్ద భూమా చంద్రశేఖర్ రెడ్డి మృతదేహం లభ్యమయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భూ సర్వే పూర్తి చేయాలి : ఆర్డిఒ

ప్రజాశక్తి - రుద్రవరం : మండలంలోని మందలూరు, చిలకలూరు, గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర భూ సర్వే కార్యక్రమాన్ని రెండ్రోజుల్లో పూర్తి చేయాలని నంద్యాల ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండలంలో జరుగుతున్న భూ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రకారం కొలతలు వేసి సరిహద్దులు ఏర్పాటు చేస్తారని, మందలూరు గ్రామానికి 1380, చిలకలూరు గ్రామానికి 1350 సరిహద్దు రాళ్లను పాతనున్నట్లు చెప్పారు. తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్ బాషా, గ్రామ సర్వేయర్లు సిబ్బంది పాల్గొన్నారు.



సర్వే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్

కమ్యూనిస్టు యోధుడు ముక్తార్ పాషా

ప్రజాశక్తి - నంద్యాల : కమ్యూనిస్టు యోధుడు ముక్తార్ పాషా అని, విద్యార్థి దశ నుండి విప్లవ భావాలకు ఆకర్షితుడై పిడిఎస్యు సంఘానికి బాధ్యత వహిస్తూ విద్యార్థుల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేశారని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎం.శంకర్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీనివాస సెంటర్లోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో ఎస్ఎండి రఫీ అధ్యక్షతన ముక్తార్ పాషా మూడవ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



నివాళ్లులర్పిస్తున్న దృశ్యం



స్వాగతం పలుకుతున్న ఇఒ, ప్రధాన అర్చకులు, వేద పండితులు

మల్లన్న సన్నిధిలో తెలంగాణ చీఫ్ సెక్రటరీ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను ఆదివారం తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా స్వామి అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి కుటుంబ సమేతంగా చేరుకోగా దేవస్థానం ఇఒ ఎస్.లవన్న, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. ఆ తరువాత ముందుగా స్వామి వారిని, అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆ తరువాత వారికి వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అనంతరం శేష వస్త్రాలను, ప్రసాదాలను ఇఒ అందజేశారు.

అన్నదాన పథకానికి విరాళం

శ్రీశైల దేవస్థానంలోనిఅన్న ప్రసాద పథకానికి నంద్యాలకు చెందిన జెపి వెంకటేశ్వరరావు కుటుంబ సమేతంగా ఒక లక్ష 116 రూపాయలను విరాళంగా దేవస్థానం పర్యవేక్షకులు హిమబిందుకు అందజేశారు. దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

టిడిపి పొలిటికల్ యాక్షన్ కమిటీలో బిసికి స్థానం

ప్రజాశక్తి - బనగానపల్లె



మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ పొలిటికల్ యాక్షన్ కమిటీలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డికి స్థానం కల్పించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీ రాజకీయ కార్యక్రమాల పర్యవేక్షణకు పొలిటికల్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డిని నియమించారు. టిడిపి పొలిటికల్ ఎలక్షన్ కమిటీలోకి ఎంపిక చేయడంతో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బోరింగ్కు మరమ్మతులు చేయించండి సారూ..

ప్రజాశక్తి - సంజామల

సంజామల మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద చెడిపోయిన బోరింగుకు మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. బోరింగ్ చెడిపోయి నెలరోజులు కావస్తుందని, సంబంధిత అధికారులకు తెలిపినా పట్టించు కోవడం లేదని ప్రజలు వాపోయారు. విద్యుత్ పోయినప్పుడు ఈ బోరింగు నీటిని వాడుకొనే వారమన్నారు. సంబంధిత అధికారులు బోరింగ్ రిపేరీ చేయించి నీటి సమస్య తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.



విరిగిపోయిన బోరింగ్

మాలోల సన్నిధిలో శేర్తి పూజ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : అహోబిల మఠం 46వ పీఠాధిపతి శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి మాలోల నరసింహ స్వామి సన్నిధిలో శేర్తి పూజ ఆదివారం నిర్వహించారు. మాలోల నరసింహ స్వామి ఉత్సవ మూర్తిని మూలమూర్తితో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. పీఠాధిపతి భవనాశి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి మాలోల నరసింహ స్వామి వారిని ప్రత్యేకంగా ఆరాధించి ప్రసాదాలను నివేదించారు.

బాధిత కుటుంబాలకు చేయూత

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు జంగాల కాలనీలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఇళ్లలోకి నీరు చేరింది. విషయం తెలుసుకున్న 16వ వార్డు కౌన్సిలర్ విజయ చౌదరి తక్షణమే కాలనీ కుటుంబాలకు రెండు ప్యాకెట్ల కర్నూలు సోనా బియ్యం ఆదివారం అందజేశారు. అలాగే కాలనీకి సంబంధించిన రోడ్డు సమస్యను ఎమ్మెల్యే అతి త్వరలో పరిష్కరిస్తారని వారికి భరోసా కల్పించారు. కార్యక్రమంలో వార్డు కన్వీనర్లు నాగరాజు, రమణ, వైసిపి నాయకులు రమణారెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



29న మహాధర్నాను జయప్రదం చేయండి

- కెవిపిఎస్, వ్యకాసం

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

బిజెపి మతోన్మాదాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, భారత లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, సామాజిక న్యాయం కోసం ఈ నెల 29న విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, కెవిపిఎస్ జిల్లా నాయకురాలు కె.రంగమ్మలు కోరారు. ఆదివారం స్థానిక భరత్ కాంప్లెక్స్లో చలో విజయవాడ పోస్టర్ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు నిర్వీర్యం చేస్తున్నాయని,సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేశాయన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్ళించడం, 20 రకాల పథకాలను ఎత్తివేయడం పూర్తి అన్యాయమన్నారు. దళిత, గిరిజనులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును 300 యూనిట్లకు పెంచాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను అమలు చేయాలన్నారు. డప్పు శర్మకారులకు పెన్షన్ రూ. 5 వేలకు పెంచాలని, స్మశానంలో పనిచేస్తున్న కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దళితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈనెల 25, 26 తేదీలలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర నిర్వహించి 29న జరిగే చలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం జిల్లా నాయకులు పి.పక్కిరి సాహెబ్, వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు లింగస్వామి, శ్రీనివాసులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



మహాధర్నా పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

సొంత నిధులతో వీధి లైట్లు వేయిస్తా

- భూమా కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : మండలంలోని బాచ్చాపురం గ్రామంలో వీధిలైట్లు లేవని ప్రజలు తెలియజేయడంతో తన సొంత నిధులతో వేయిస్తానని బిజెపి తాలూకా బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం గ్రామంలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి పలు సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో సిసి రోడ్లు ఉన్నా మురికి కాలువలు లేవని ప్రజలు తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు అన్నెం ఓబుల్ రెడ్డి, బారెడ్డి రాజగోపాల్ రెడ్డి, చింతకుంట్ల హుస్సేన్ రెడ్డి, చింతకుంట జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అహోబిలంలో మాజీ ఎంపీ గంగుల

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

అహోబిలం క్షేత్రంలోని స్వామి అమ్మవార్లను మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. మాజీ ఎంపీ దిగువ అహోబిలం, ఎగువ అహోబిలంలోని లోని ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామి అమ్మవార్లని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంగుల పీఠాధిపతిని దర్శించుకున్నారు. మఠం ప్రతినిధి సంపత్ గంగులకు పూలమాల, శాలువా వేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు వేణుగోపాలన్ పాల్గొన్నారు.



ఎగువ అహోబిలంలో పీఠాధిపతితో మాజీ ఎంపీ గంగుల ప్రతాప్ రెడ్డి

వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమే...

- వైసిపి నాయకులు జాగ్రత్తగా ఉండాలి : టిడిపి



నంద్యాలలో దీక్షలను ప్రారంభిస్తున్న మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్


వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, వైసిపి నాయకులు జాగ్రత్తగా ఉండాలని టిడిపి నాయకులు హెచ్చరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్టు నిరసిస్తూ నంద్యాల ఎమ్మార్వో ఆఫీస్ ముందు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 12వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో వడ్డెర సంఘం నాయకులు కూర్చున్నారు. దీక్షలను మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వడ్డెర కమిటీ ప్రధాన కార్యదర్శి జె.తిరుపాల్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై అక్రమంగా పెట్టిన కేసులను కొట్టివేసి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమన్నది వైసిపి నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి టిడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ దీక్షలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు పిసి వెంకటసుబ్బయ్య, కన్వీనర్ మంజుల సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శి వడ్డె జనార్ధన్, కార్యదర్శి సంపంగి రామకష్ణ , గుంజ నారాయణ, మంజుల వెంకటస్వామి, చెల్లా మద్దిలేటి, పల్లపు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ జయసూర్య, అబ్బర్వర్ దేవల్ల మురళి, భాస్కర్ రెడ్డి, గంజాయి నాగముణి, మర్తుజావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, జమీల్, రసూల్ ఖాన్, గని, నిమ్మకాయల రాజు, మోహన్, మద్దిలేటి, ప్రవీణ్ రగడ, బొల్లెద్దుల రాజన్న పాల్గొన్నారు. **పాములపాడు :** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ పాములపాడులో టిడిపి నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. టిడిపి మండల అధ్యక్షులు హరినాద్ రెడ్డి మాట్లాడారు. టిడిపి నాయకులు స్వాములు, లింగాల సర్పంచి బాల మల్లేశ్వర రెడ్డి, నాయకులు రాము చౌదరి, లింగస్వామి, నాగార్జున గౌడ్, కరీం భాష, ప్రసాదు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎలాంటి తప్పు చేయలేదని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా పట్టణంలోని టిడిపి కార్యాలయ సమీపంలో బెస్త సంఘం, మత్స్యకారుల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. సాయంత్రం దీక్షలో పాల్గొన్న నాయకులకు బిసి ఇందిరా నిమ్మరసం ఇచ్చి విరమింపజేసారు. కార్యక్రమంలో టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, మైనార్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు రాయలసీమ సలాం, నాయకులు టిప్టాప్ కలాం, అల్తాఫ్ హుస్సేన్, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు. **బేతంచెర్ల :** రాజకీయ కుట్రపూరితమైన కేసులకు భయపడే ప్రసక్తే లేదని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి మండల కన్వీనర్ గుణం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో ఆర్ఎస్ రంగాపురం గ్రామం నుండి గుటుపల్లి గ్రామంలో గల గుటిపల్లి పెద్దరాజు దర్గా వరకు కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. పట్టణ కార్యదర్శి షేక్షావల్లి చౌదరి, సుధాకర్ చౌదరి, బుగ్గానపల్లి రమేష్, సిమెంట్ నగర్ రాముడు, వాసు, కొలుములపల్లి రమేష్, లొడ్డ శేఖర్, నల్లాడి భూపాల్, శ్రీనివాస గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.



నందికొట్కూరులో మాట్లాడుతున్న నాయకులు



పాములపాడు : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ



బనగానపల్లె : నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేస్తున్న బీసీ ఇందిరా



బేతంచెర్ల : పాదయాత్ర చేస్తున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి తదితరులు